క్లుప్తంగా

అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు బహూకరణ



కుర్చీలు అందజేస్తున్న రమేష్‌నాయక్

మఠంపల్లి : మండలంలోని కొత్తదొనబండతండాలో గల అంగన్‌వాడీ కేంద్రానికి స్థానిక బీఆర్‌ఎస్ ఉపాధ్యక్షుడు బానోతు రమేష్‌నాయక్ శుక్రవారం కుర్చీలు బహూకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బానోతు విజయ బాలానాయక్, ఉపసర్పంచ్ పాండునాయక్, మాజీ ఎంపీటీసీ బానోతు బాల, వార్డు సభ్యులు భీముడు, లాలు, రాములు, బాలునాయక్, అంగన్‌వాడీ టీచర్ సంతోషికుమారి, సక్రి, లక్ష్మి, చిన్నోడు తదితరులు పాల్గొన్నారు.

జీపీ నిధులు రికవరీ చేయాలని నోటీస్

మేళ్లచెరువు : మేళ్లచెరువు గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం జరిగాయని, ఈ నిధులను రికవరీ చేయాలని కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు తహసీల్దార్ జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. గ్రామపంచాయతీ నిధులు రూ. 1, 99,12,112 సర్పంచ్ శంకర్‌రెడ్డి దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వచ్చినట్లు పేర్కొన్నారు. ఆ నిధులను 45 రోజుల్లో తిరిగి రాబట్టి గ్రామపంచాయతీ అకౌంట్‌లో జమచేయాలని నోటీసు జారీ చేసినట్లు ఆమె తెలిపారు.

ఘనంగా సాగర్ సిమెంట్స్ పరిశ్రమ వార్షికోత్సవం



కేక్ కట్ చేస్తున్న పరిశ్రమ అధికారులు

మఠంపల్లి : మండల కేంద్రం సమీపంలోని సాగర్ సిమెంట్స్ పరిశ్రమ ఏర్పడి 43 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమ అధికారులు కేక్ కట్ చేశారు. పరిశ్రమలోని ఉద్యోగులు, కార్మికులకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ సీనియర్ అధికారులు మోహన్‌రెడ్డి, జీఎం.ఎంపీ రమణమూర్తి, వీపీ సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ వీపీ హరిదాసు, డీజీఎం హెచ్‌ఆర్ ఆనందరెడ్డి, జీఎం స్పోర్ట్స్ తూడి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతకు సన్మానం



జానీపాషాను సన్మానిస్తున్న సర్పంచ్, తదితరులు

మునగాల : మండలంలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన షేక్ జానీ.. మదర్ థెరిస్సా బ్లడ్ గ్రూప్ ద్వారా 18 సార్లు రక్తదానం చేసి, పలువురి చేత రక్తదానం చేయించాడు. దీంతో శుక్రవారం గణతంత్ర దినోత్సవంలో భాగంగా మునగాలలోని ప్రాథమికోన్నత పాఠశాలలో పలువురు ఆయనను శాలువాతో సన్మానించారు. సర్పంచ్ వెంపటి భీష్మారావు, ప్రధానోపాధ్యాయుడు రామ్మోహన్‌రావు, అంబేద్కర్ యూత్ సభ్యులు వెంపటి నరేష్, వాసు, షేక్ గౌస్, షేక్ లతీఫ్, గుర్వయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న శాకాంబరీ ఉత్సవాలు



శాకాంబరీ అలంకరణలో కనకదుర్గ

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీకనకదుర్గ దేవాలయంలో శాకాంబరీ ఉత్సవాలు కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్, లావణ్య దంపతులు ప్రారంభించారు. తొలుత శ్రీకనకదుర్గ అమ్మవారిని వివిధ ఆకుకూరలు, కూరగాయలు, పూలు పండ్లతో విశేషంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

పురస్కారం ప్రకటన హర్షణీయం

మునగాల : మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, ప్రముఖ సినీ హీరో చిరంజీవికి భారత ప్రభుత్వం పద్మవిభూషణ్ ప్రకటించడం హర్షణీయమని మునగాల మండలానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు డా.వేమూరి సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు.

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో 75వ గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, ఆయా పార్టీ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కోదాడ : క్యాంపు కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి



హుజూర్‌నగర్ : పులిచింతల ప్రాజెక్టు టీఎస్ జెన్‌కోలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎస్ఈ దేశ్యా, తదితరులు



కోదాడ : మున్సిపల్ కార్యాలయంలో కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి



గరిడేపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..



కోదాడఅర్బన్: ఎస్ఆర్ఎం పాఠశాలలో..



హుజూర్‌నగర్‌లో జెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజూర్‌నగర్ : కోర్టులో జెండా ఎగుర వేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్



మఠంపల్లి : జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ



కోదాడరూరల్ : జాతీయ గీతం ఆలపిస్తున్న తహసీల్దార్ సాయాగౌడ్, తదితరులు



అనంతగిరి : తహసీల్దార్ కార్యాలయంలో..



చిలుకూరు : మండల పరిషత్ కార్యాలయంలో..



మునగాల : తహసీల్దార్ కార్యాలయంలో..



హుజూర్‌నగర్‌లో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి



నడిగూడెంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ హేమామాలిని



హుజూర్‌నగర్‌రూరల్ : జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జ్ ఎంపీడీఓ లావణ్య



మేళ్లచెరువు : తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ జ్యోతి



మోతెలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో..



హుజూర్‌నగర్ : మున్సిపల్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న కమిషనర్, చైర్‌పర్సన్



మఠంపల్లి : మట్టపల్లిలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న వేద పాఠశాల విద్యార్థులు



మఠంపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



మునగాల గ్రామపంచాయితీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న సర్పంచ్ ఉపేందర్



కోదాడరూరల్ : కాపుగల్లు పీఏసీఎస్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న చైర్మన్



కోదాడ : కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో..

కార్యకర్తలకు అండగా గులాబీ జెండా

● మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ : కార్యకర్తలు, నాయకులకు గులాబీ జెండా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉన్న కార్యకర్తలు బేతవోలుకు చెందిన కలపంగు కళ్యాణ్, జెర్రిపోతులగూడెంకు చెందిన నలబాల రమేష్, వల్లాపురంనకు చెందిన పల్లా రవి ఇటీవల మృతి చెందారు. శుక్రవారం కోదాడలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారి కుటుంబసభ్యులకు రెండు లక్షల రూపాయల చొప్పున పార్టీ బీమా చెక్కులను ఆయన అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్యబాబు, చందు నాగేశ్వరరావు, పల్లా నర్సిరెడ్డి, గంధం పాండు తదితరులు పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్ పార్టీ బీమా చెక్కులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి



కోదాడలో ర్యాలీ నిర్వహిస్తున్న రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు

కోదాడఅర్బన్ : కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపు మేరకు శుక్రవారం కోదాడ పట్టణంలో ఆయా సంఘాల ఆధ్వర్యంలో ట్రాక్టర్లు, ఆటోలు, బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ చౌక్ వద్ద నిర్వహించిన సభలో మట్టిపల్లి సైదులు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్, మతోన్మాద విధానాలతో దేశంలోని అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. కార్మిక వర్గాలు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రం నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించిందని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం అమలు చేయకుండా కార్మికులను మోసం చేస్తున్నదన్నారు. దేశంలోని రైతుల పోరాటంతో మూడు రైతు వ్యతిరేక నల్లచట్టాలను వెనక్కి తీసుకుందని, కానీ మళ్లీ వాటి అమలుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. సీఐటీయూ జిల్లా నాయకుడు మిట్టగనుపుల ముత్యాలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.రాములు, ఆయా సంఘాల నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, సత్యనారాయణ, చంద్రయ్య, సైదా, వెంకటేశ్వరరావు, దాసరి శ్రీనివాస్, బాలేమియా, జానయ్య, రామకృష్ణారెడ్డి, సూర్యనారాయణ, చినరాములు, స్వరాజ్యం, వెంకటేష్, కిషోర్, వినోద్, మధు, సతీష్, కొండారెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ సేవా అవార్డులు ప్రదానం



హుజూర్‌నగర్ : కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న తహసీల్దార్ నాగార్జునరెడ్డి



మేళ్లచెరువు : కలెక్టర్ వెంకట్రావ్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఏఎస్ఐ ఆనంద్‌నాయక్

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ తహసీల్దార్ మండడి నాగార్జునరెడ్డి ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపికయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నారు. ఇదిలా ఉండగా మండల పశువైద్యాధికారి శ్రీనివాసరెడ్డి, మండల ప్రణాళిక గణాంక అధికారి గుణగంటి క్రాంతి, తహసీల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ మేకపోతుల శ్రీనివాస్ ఉత్తమ అవార్డులను అందుకున్నారు. దీంతో పలువురు వారిని అభినందించారు.

ఏఎస్ఐ ఆనంద్‌నాయక్‌కు అవార్డు

మేళ్లచెరువు : మేళ్లచెరువు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ ఆనంద్ నాయక్ శుక్రవారం సూర్యాపేటలో జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ వెంకట్రావ్, ఎస్పీ రాహుల్ హెగ్డే చేతుల మీదుగా ఉత్తమ సేవా పతకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

అవార్డు గ్రహీతలకు అభినందనలు

గరిడేపల్లి : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవంలో గరిడేపల్లి ఎంపీడీఓ వనజ ఉత్తమ అధికారి అవార్డును కలెక్టర్ వెంకట్రావ్ చేతుల మీదుగా అందుకున్నారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో టైపిస్టుగా విధులు నిర్వహిస్తున్న వరుణ్‌కుమార్ ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఉత్తమ అవార్డు సాధించడం పట్ల ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలారమణారెడ్డి, అధికారులు, సిబ్బందితో పాటు మండల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వారికి అభినందనలు తెలిపారు.



కోదాడరూరల్ : కలెక్టర్ వెంకట్రావ్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సాయాగౌడ్

కేవీకే శాస్త్రవేత్తలకు అవార్డులు

గరిడేపల్లి : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ వెంకట్రావ్ చేతుల మీదుగా కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త సీహెచ్.నరేష్, గృహవిజ్ఞాన శాస్త్రవేత్త సుగంధి ఉత్తమ అవార్డులు అందుకున్నారు. కేవీకే ద్వారా చేపట్టిన వివిధ శిక్షణ, విస్తరణ కార్యక్రమాలు, క్షేత్ర సందర్శన, క్షేత్ర పరిశీలనల ద్వారా రైతులను చైతన్యం చేయడం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో విస్తృత కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించినందుకు ఈ అవార్డులు ఇచ్చినట్లు అవార్డు గ్రహీతలు తెలిపారు.

ఉత్తమ తహసీల్దార్‌గా సాయాగౌడ్

కోదాడరూరల్ : కోదాడ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న టి.సాయాగౌడ్ జిల్లా ఉత్తమ తహసీల్దార్‌గా ఎంపికయ్యాడు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర వేడుకలలో ఆయన జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. వరుసగా రెండోసారి తనకు అవార్డు రావడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల్లో 'తేజ' విద్యార్థుల ప్రతిభ



ప్రశంసాపత్రాలు చూపుతున్న విద్యార్థులు

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండలో గల తేజ విద్యాలయ విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి మూడవ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రమాసోమిరెడ్డి శుక్రవారం తెలిపారు. కేంద్ర ప్రభుత్వ భూ విజ్ఞాన మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో పనిచేసే భారత జాతీయ సముద్ర సమాచార సేవల కేంద్రం ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లోని నిజాంపేటలో ఈ పోటీలు నిర్వహించారు. ఫైనల్ పోటీల్లో 15 టీంలు పాల్గొనగా తమ పాఠశాలకు చెందిన సృజన్, సునందు, శాశ్వత్‌లు మూడోవ స్థానంలో నిలిచారని చెప్పారు. ఈ సందర్భంగా ఇన్కాయిస్ సంస్థ డైరెక్టర్ టీఎం. బాలకృష్ణ నాయర్ విద్యార్థులకు రూ.2వేల నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రాలను అందజేసినట్లు ఆయన తెలిపారు.

బీఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

మునగాల : సామాజిక న్యాయం, సాంఘిక సమానత్వం రాజ్యాంగ ఆశయంగా డా.బాబా.సాహెబ్ అంబేద్కర్ దేశ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని మాదిగ బహుజన స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంపటి సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగంగా భారత రాజ్యాంగం వెలుగొందుతుందన్నారు. ఇంతటి గొప్ప రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ప్రపంచంలో గొప్ప మేధావిగా ప్రశంసలు పొందారని కొనియాడారు. అంటరానితనం నిర్మూలన, విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లను రాజ్యాంగంలో పొందుపరచడంలో అంబేద్కర్ చేసిన కృషికి బాబు జగ్జీవన్‌రావ్ పాత్ర తోడుగా నిలించిందన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్‌గా అవిరళ కృషి చేసి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్‌ను స్మరిస్తూ, ఆయన ఆశయ సాధనకు ప్రతి భారతీయ పౌరుడు కృషిచేయాలని సైదులు కోరారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతగిరి : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యుత్ కార్మికుల 327 యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ, మునగాల సబ్ డివిజన్ అధ్యక్షుడు పాండు, హుజూర్‌నగర్ డివిజన్ కార్యదర్శి గులాం హుస్సేన్, అనంతగిరి మండల అధ్యక్షుడు కె.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పద్మావతికి సన్మానం

అనంతగిరి : కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి శుక్రవారం అనంతగిరికి వచ్చిన సందర్భంగా టీయూడబ్ల్యూజే ఐజేయూ కమిటీ జర్నలిస్టులు ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు తూములూరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గోళ్ల నరేష్‌కుమార్, ఉపాధ్యక్షుడు రహీముద్దీన్, వీరన్న, ఉపేందర్‌రావు, గోపతి వినోద్‌కుమార్, రవీంద్రనాయక్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని లా సెక్రటరీకి వినతి

కోదాడరూరల్ : తమ కోర్టు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం రాత్రి కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లా సెక్రటరీ తిరుపతిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జున, ఉపాధ్యక్షుడు గాలి శ్రీనివాస్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి సాధుశరత్‌బాబు, కోశాధికారి పాషా, దొడ్డా శ్రీధర్, చలం ఉన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



కార్మికులకు లేబర్‌కార్డులు పంపిణీ చేస్తున్న సర్పంచ్ అన్నెం శిరీష

హుజూర్‌నగర్‌రూరల్ : లేబర్‌కార్డులు ఉన్న కార్మికులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని వేపలసింగారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సీఎస్‌సీ హెల్త్ శిబిరాన్ని హెల్త్ క్యాంప్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం పులువురు కార్మికులకు లేబర్ కార్డులు పంపిణీ చేశారు. కాగా, 100 మందికి 50 రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో టెక్నీషియన్లు ప్రశాంత్, కార్తీక్, సతీష్, వాజిద్, కార్యదర్శి పెండెం నాగమణి, గ్రామ పెద్దలు సారెడ్డి భాస్కర్‌రెడ్డి, సైదిరెడ్డి, కార్మిక సంఘం నాయకులు, భవన నిర్మాణ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.